# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

శుక్రవారం | 27 | జూన్ | 2025 | పేజీలు: 6




## తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి

4



### మహాత్మా గాంధీ స్ఫూర్తితో

# సంక్షేమమే ధ్యేయంగా ముందుకు

- ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా అధికారులు కృషి చేయాలి
- ఆదివాసీల సమస్యలు పరిష్కరిస్తాం
- 9 రోజుల్లోనే రూ. 9 వేల కోట్లు రైతుల ఖాతాల వేశాం
- మంత్రులు జూపల్లి కృష్ణారావు, గడ్డం వివేక్ వెంకట్ స్వామి
- జిల్లాలో మంత్రుల పర్యటన
- ఘనస్వాగతం పలికిన అధికారులు, ప్రజా ప్రతినిధులు

**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 26 (ప్రజాజ్యోతి):** మహాత్మా గాంధీ అందించిన స్ఫూర్తితో ప్రజా సంక్షేమమే ధ్యే యంగా ముందుకు సాగుతు న్నామని, రాష్ట్ర ప్రభుత్వం ప్ర తిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఆరులైన పే దలందరికీ సమర్థంగా అందించాల్సిన బాధ్యత అధికారుల పైనే ఉందని రాష్ట్ర ప్రొహిబిషన్ ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతి క, పురావస్తుశాఖ, ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణరావు అన్నారు. జిల్లా పర్య టనలో భాగంగా మంత్రి గడ్డం వివేక్ వెంకట్ స్వామితో కలిసి ఆయన జిల్లా కేంద్రానికి వచ్చిన నేపథ్యంలో



మిగతా 2లో..



## కుప్టి ప్రాజెక్టు పనులు ప్రారంభించాలి

### ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 26, (ప్రజాజ్యోతి):** అదిలాబాద్ జిల్లాలో బోథ్ ని యోజకవర్గం అతిపెద్దదని, 10 మండలాలతో కూడిన ఈ నియోజకవర్గంలో సాగునీటి ఇబ్బందులు

..మిగతా 3లో



## పది సంవత్సరాల్లో నియోజక వర్గం వెనుకబడింది

- 27, 28 ప్యాకేజీ లు పూర్తి చేసి సాగు నీరు అందించండి
- బాసర ఆలయానికి వెనక్కి మ ళ్లిన నిధులు ఇవ్వండి
- అర్లి బ్రిడ్జి నిర్మాణం పై దృష్టి సారించండి
- జిల్లా ఇన్చార్జి మంత్రిని కోరిన ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్

4



మంత్రి జూపల్లి కృష్ణారావు తలమడుగులో ఆరోగ్య కేంద్రం ప్రారంభం

### విద్య వైద్యానికి రాష్ట్ర ప్రభుత్వం

# ప్రత్యేక ప్రాధాన్యత

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 26, (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న ప్పటికీ రాష్ట్రంలో విద్యా, వై ద్యం అందించడానికి ప్రత్యేక కృషి చేస్తుందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటకశాఖ, ఉ మ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. విద్యాభివృద్ధికి, పేదలకు మెరు గైన వైద్యం కొరకు ప్రత్యేక నిధు లు కేటాయిస్తుందని పేర్కొన్నా రు. గురువారం జిల్లాలోని తలమడుగు మండల కేంద్రం లో పిహెచ్ సి సెంటర్ నుమంత్రి జూపల్లి కృష్ణా రావు, ఆదిలా బాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్‌లతో

మిగతా 2లో..

## మన్కపూర్ అడవిలో అక్కడి దేవతలకు పూజలు



**నార్నూర్ జూన్ 26(ప్రజా జ్యోతి):** పాసవులు అడవిలో మేతకోసం వెళ్లినావుడు అడవి జంతువులు నుండి ఆటవంటి ప్రమాదము రాకూడచుడాలని పడిపంట లకు అడవి జంతువుల నుండి కాపీడాలని మొకినారు. ఈ కారియక్రమములో మెస్రం. రూపదేవ్ పటేల్. మాజీ. ఎంపీపీ. తొడసం. నాగోరావ్. మాజీ ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ వైస్ చెర్మన్. మెస్రం. చంద్రశావ్ దేవరీ. మెస్రం. మోతిరం. మెస్రం. శీతారం. తొడసం జంగు. మెస్రం. రాము తొడసం. గోపాల్. మెస్రం. సోము.జుగ్నక్. హన్మంత్రావు. మెస్రం. ఎందురశావ్. కుంర. నాగోరావ్ ఆత్రం రాజేష్. మెస్రం. ప్రభాకర్ కొట్నాక్. నానాజీ. మెస్రం. యాదొరావు. కుంర. సేద్మారావు. మెస్రం. కొట్నాక్. పావనకుమార్. మెస్రం. జంగు. ఆత్రం. రమేషమెస్రం. మోతిరం. జుగ్నక్. భీంరావ్. కొట్నాక్ విజయకుమార్. ఆత్రం. భీంరావ్. మెస్రం. బాధిరావు. రైసిడం. రూపదేవ్. పాల్గొన్నారు.



## మంత్రులకు ఘనస్వాగతం పలికిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 26, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రిగా నియమితులైన త ర్వాత ఆదిలాబాద్ జిల్లా కేంద్రా నికి తొలిసారిగా విచ్చేసిన రా ష్ట్ర పర్యాటక ,సాంస్కృతిక శా ఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ని, రాష్ట్ర గనులు,కార్మిక, ఉపా ధి శిక్షణ శాఖల మంత్రి వివేక్ వెంకట స్వామిని తెలంగాణ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. మావల వద్ద ఘన స్వాగతం పలికి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానిం చి తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరం చు శ్రీకాంత్ రెడ్డి స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్ర హానికి, గాంధీ పార్క్ లోని మ హాత్మా గాంధీ విగ్రహానికి, కొమ రం భీమ్ చౌక్ లోని కొమరం భీం విగ్రహానికి మంత్రులు పూ లమాలలు వేసి ఘనంగా నివా ళులర్పించారు. ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్, ఎమ్మెల్సీ దండే విఠల్, డిసిసిబి చైర్మన్ అడ్డి బోజారె డ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు, ఆదిలాబాద్ పార్లమెంట్ నియో జకవర్గ ఇన్చార్జి ఆత్రం సుగుణ క్క, మాజీ ఎంపీ సోయంబా పూరావు, ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గ ఇన్చార్జిలు కంది శ్రీనివాసరెడ్డి,ఆడే గజేందర్, కాంగ్రెస్ నాయకులతో బోరం చు శ్రీకాంత్ రెడ్డి కలిసి పూల మాలలు వేసి నివాళులు అ ర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రాన్ని విచ్చేసిన మం త్రులకు పోలీసులు గౌరవ వందనం సమర్పించారు.

# సంక్షేమమే ధ్యేయంగా ముందుకు





(మొదటి పేజీ తరువాయి)

మంత్రులుగా నియమితులైన తర్వాత తొలి సారి జిల్లాకు రావడంతో వారికి ఉమ్మడి జిల్లా కలెక్టర్ లు, ఎస్పీ లు, ప్రజా ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. మొదట స్థానిక గాంధీ పార్కులో మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి జై బాపు, జైభీం, జై సంవిదాన్ నినాదాలు చేశా రు. అంతకుముందు పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు రాజర్షి షా, అభిలాష అభినవ్, వెంకటేష్ దోత్రే, కుమార్ దీపక్, ఎస్పీలు అఖిల్ మహాజన్, క్రాం తి లాల్ పాటిల్, జానకి షర్మి ల, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా, ఎక్సై జ్ సూపరింటెండెంట్ హిమ బిందు తదితరులు మంత్రుల కు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. అక్కడి నుండి అంబేద్కర్ చౌక్ వద్ద డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ విగ్ర హానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రులు జూపల్లి కృ ష్ణారావు, గడ్డం వివేక్ వెంకట స్వామి మాట్లాడుతూ మహా త్మా గాంధీ ఇచ్చిన స్ఫూర్తితో ముందుకు వెళతామని, జిల్లాలోని ఆదివాసీల పరిస్థితులను మెరుగుపరిచి జిల్లా అభివృద్ధి బాటన నడిచేలా శాయ శక్తు లా కృషి చేస్తామన్నారు. అ హింసా పద్ధతిలో శాంతియు తంగా స్వాతంత్రం తెచ్చిన మ హాత్మా గాంధీని ఆదర్శంగా తీ సుకుంటూ ముందుకు సాగు తామన్నారు. మహాత్మా గాంధీ ఆలోచన విధానం, బీ.ఆర్. అంబెడ్కర్ అనుసరించిన జీవ న విధానం ద్వారానే సమస్య లకు పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జడ్పీ సమావేశ మంది రంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లా సమావేశం లో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ప్ర భుత్వం ప్రతిష్టాత్మకంగా అమ లు చేస్తున్న వివిధ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్ధవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత అధికారులదేనని, అర్హులైన ప్ర తి ఒక్కరికి పథకాల ఫలాలు అందించేందుకు మరింత బా ధ్యతా యుతంగా పని చేస్తూ ప్ర జల మన్ననలు పొందాలని జి ల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణా రావు సూచించారు. జిల్లా పర్యటనలో భాగంగా గురువా రం స్థానిక జిల్లా పరిషత్ సమా వేశ మందిరంలో ఏర్పాటు చేసి న ఉమ్మడి జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో మంత్రి గడ్డం వి వేక్ వెంకట్ స్వామి తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఉమ్మడి జిల్లాల ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు సమావేశం లో పాల్గొన్నారు.ఆయా శాఖల వారిగా సమీక్ష నిర్వహించి అధి కారులకు దిశా నిర్దేశం చేశారు. ముందుగా రాష్ట్ర మంత్రులను ఎమ్మెల్యేలు శాలువాలతో ఘ నంగా సత్కరించారు. మంత్రు లుగా నియమితులైన తర్వాత తొలిసారి జిల్లాకు వచ్చిన నేప థ్యంలో వారిని శాలువాలు కప్పి సత్కరించి అభినం దనలు తెలియచేశారు. అనంతరం ఆ యా జిల్లాల కలెక్టర్లు శాఖల పరిధిలో చేపడుతున్న అభివృ ద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు ఇతరత్రా వివరాలను వెల్లడిం చారు. శాఖల వారిగా జరిగిన సమీక్షలో ఎమ్మెల్యేలు పలు సమస్యలను ప్రస్తావించ గా వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని మంత్రు లు ఆదేశించారు. ప్రజా ప్రభు త్వ పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరగాలని ఈ సందర్భంగా మంత్రులు స్ప ష్టం చేశారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు రాజర్షి షా, అభిలాష అభినవ్, వెంక టేష్ దోత్రే, కుమార్ దీపక్, ఎ స్పీలు అఖిల్ మహాజన్, క్రాంతి లాల్ పాటిల్, జానకి షర్మిల, ఎంపీ గోడం నగేష్,ఎమ్మెల్సీ దండె విట్టల్, ఎమ్మెల్యేలుగడ్డం వినోద్, పాయల్ శంకర్, మహే శ్వర్ రెడ్డి, ప్రేమ్ సాగర్ రావు, అనిల్ జాదవ్, కోవలక్ష్మి, పా ల్వాయి హరీష్ బాబు, వెడమ బొజ్జు పటేల్, రామారావు పా టిల్ తో పాటు ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొ న్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణ రావు మాట్లాడుతూ ప్రజా ప్ర భుత్వం చేపట్టిన పథకాల ఫ లాలు పూర్తి పారదర్శకథతో నిర్ణిత సమయంలో అర్హులకు చేరాలన్నారు. ప్రభుత్వాలు చే సే చట్టాలు అమలు చేసే బా ధ్యత అధికారులపై ఉన్నందున అధికారులు మనస్ఫూర్తిగా విధులు నిర్వహిస్తేనే ప్రభుత్వ ఆ శయం నెరవేరుతుందని పేర్కొ న్నారు. గ్యాస్ సబ్సిడీ పథకం అమలులో క్షేత్ర స్థాయిలో తలె త్తుతున్న సమస్యలను పరిష్క రించే దిశగా చర్యలు తీసుకో వాలన్నారు. ప్రభుత్వం నిర్దేశిం చిన లక్ష్యం ప్రకారం ప్రతి లబ్ధి దారుడికి పథకాల ఫలాలు అం దేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. భూ భారతి ద్వార నిర్దేశిత సమ యంలోపు సమస్య పరిష్కా రమ య్యేలా చూడాలని, గ్రా మస్థాయిలోనూ పథకాల అమ లుపై సమగ్ర నివేదిక రూపొం దించాలని తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలుపై సమగ్ర ప ర్యవేక్షణ తప్పనిసరి అన్నారు. ఎటువంటి సమస్య ఉన్నా జి ల్లా ప్రజలు దరఖాస్తులను సం బంధిత అధికారికి వాట్స్ ఆప్ ద్వార అందించాలని, వాటిపై రివ్యూ చేసి పరిష్కరించాలని దిశా నిర్దేశం చేశారు. సమష్టి కృషితో పని చేసి సత్ఫలితాల ను సాధించాలన్నారు. అదేవి ధంగా మంత్రి గడ్డం వివేక్ వెంక టస్వా మి మాట్లాడుతూ జిల్లా ఇంచార్జ్ మంత్రిగా జూపల్లి కృ ష్ణా రావు నియమిథులు కావ డం అదృష్టమని, అన్ని సమ స్యలపై ఆయనకు అవగాహన ఉందన్నారు. ఆర్థికంగా ఇబ్బం దులు ఉన్నప్పటికీ ప్రభుత్వం గ్యారంటీలను అమలు చేసేం దుకు కృషి చేస్తోందని, తాజా గా రైతు భరోసా కింద తొమ్మది రోజుల్లో 9 వేల కోట్ల పెట్టుబడి సహాయం అందించిందన్నారు. గ్యారంటీ కార్డు ప్రకారం పథకా లు అమలు కావాలంటే అధి కారులు మరింత చిత్తశుద్ధితో, బాధ్యతతో విధులు నిర్వహిం చాలని సూచించారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ తో పాటు సిఎం ఆర్ ఎఫ్ ను సైతం సమర్ధవంతంగా అమలు చేస్తున్నామని, సిఎం ఆర్ ఎఫ్ కింద 900 కోట్లు విడుదల చేశామ న్నారు. విద్య రంగానికి సైతం అధిక ప్రాధాన్య త ఇస్తూ పేదలకు నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు తెలిపా రు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కిం ద నియోజకవర్గానికి 3 వేల ఇ ళ్లు మంజూరు చేశామన్నారు. గ్యాస్ సబ్సిడీ పథకం ప్రత్యేక దృష్టి సారించాలని, అర్హులైన పేదలందరికీ సబ్సిడీ గ్యాస్ 500 కే అందేలా చర్యలు తీసు కోవాలని సూచించారు. అనం తరం ఆదిలాబాద్ నియోజక వర్గ సమస్యలను ఎమ్మెల్యే పా యల్ శంకర్ ప్రస్తావించారు. చనాక కొరట బ్యారేజ్ కోసం ని ధుల మంజూరు, రిమ్స్ సూప ర్ స్పెషాలిటి ఆసుపత్రిలో వై ద్యుల నియామకం, ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు సంబంధిం చిన పనుల్లో పురోగతి, రైతు లు ఎదుర్కుంటున్న పలు సమ స్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చి వాటిని పరిష్క రించాలని కోరారు.

# విద్య వైద్యానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత

(మొదటి పేజీ తరువాయి)

కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల పేద ప్రజలకు విద్య వైద్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుం దన్నారు. బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ తలమ డుగు తహసీల్దార్ కార్యాలయ భవన మంజూరు చేయాలి, త లమడుగు బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ కోరారు. తలమడుగు మండల కేంద్రంలో నూతన ప్రాథమిక ఆ రోగ్య కేంద్రం భవన నిర్మా ణాని కి గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 1 కోటి 56 లక్షలు మంజూ రు చేసి భవన నిర్మాణం పూర్తి చేసిందని అన్నారు. ఈ సంద ర్భంగా ఈ పిహెచ్ సి భవనం ప్రారంభోత్సవానికి ముఖ్య అ తిథులుగా గురువారం జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణా రావు, పార్లమెంట్ సభ్యులు గో డం నగేష్, బోథ్ ఎమ్మెల్యే అని ల్ జాధవ్ లు హాజరయి ప్రా రంభించారు. ఈ సందర్భ గా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మా ట్లాడుతూ పేద సంబ్బండ వ ర్గాల ప్రజల కొరకు మండల కేంద్రంలో పిహెచ్ సి నిర్మాణాని కి గత ముఖ్యమంత్రి కేసీఆర్, ఆనాటి ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు నిధులు మంజూ రు చేశారని, మండల ప్రజలు తప్పకుండా వారికి రుణపడి ఉంటారని



అన్నారు. తలమ డుగు మండల తహశీల్దార్ కా ర్యాలయం శితిలావస్థకు చేరిం దని దానిని మంజూరు చేయా లని, అదేవిధంగా పిహెచ్ సి సెంటర్ కు ప్రహరీ గోడ నిర్మిం చాలని, తల మడుగు మొద లులో ఉన్న బ్రిడ్జి నిర్మిం చాల ని, జడ్పీ ఎస్ ఎస్ పాఠ శాలకు ఉన్న పాత భవనం స్థానంలో కొత్త బిల్డింగ్ మంజూరు చేయా లని జిల్లా మంత్రి జూపల్లి కృ ష్ణారావు కి ఎమ్మెల్యే అనిల్ జాధవ్ కోరారు.

# చత్రపతి సాహూ మహారాజ్ ప్రోత్సాహంతోనే
# అంబేద్కర్ ఉన్నత చదువులు

**భారతీయ బౌద్ధ మహా సభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్.**



వాంకిడి, జూన్ 26 ( ప్రజాజ్యోతి ): వాంకిడి మండలం చత్రపతి సాహు మహారాజ్ ప్రోత్సాహంతోనే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విదేశాల్లో ఉన్నత చదువు లు చదివా గలగారని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ అన్నారు. అసమానత, అస్పృశ్యత రాజ్యం ఏలుతున్న రోజుల్లోనే అతని రాజ్యమైన కొల్హాపూర్ సంస్థానంలో కులంకు సంబంధం లేకుండా మొట్టమొదటిసారి నిమ్న కులాలకు రిజర్వేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసిన గొప్పచత్రపతి సాహు మహారాజని ఆయన అన్నారు. గురువారం వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో నిర్వహించిన రాజశి ఛత్రపతి సాహు మహారాజ్ 151 జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. భారత రాచరిక రాష్ట్రమైన కొల్హాపూర్ మొదటి మహారాజుగా వెలగొందిన సాహు మహారాజ్ గొప్ప ప్రజాస్వామ్య వాదిగా, సంఘ సంస్కర్తగా మన్ననలు పొందిన యాదవ రాజు. నిమ్న కులం , మతం సంబంధం లేకుండా తన రాజ్యంలో రిజర్వేషన్లను ఏర్పాటు చేసి అణగారిన ప్రజలకు విద్యా అందించాడని ఆయన అన్నారు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విదేశీ విద్యకు సంపూర్ణ సహకారం అందించి ప్రోత్సహించారని, విదేశాల నుండి తిరిగి వచ్చిన తర్వాత తన సంస్థలోనే అంబేద్కర్ నియమించి ఇద్దరు కలిసి అంటరానితనం రూపుమాపడానికి అనేక కార్యక్రమాలను నిర్వహించారని అన్నారు. సాహు మహారాజ్ విప్లవాత్మకమైన ఆలోచనలు విధానం నిమ్న జాతులకు ఎంతగానో ఉపయోగం పడ్డాయని,1917 నుండి1921 సంవత్సరాల మధ్య అంబేద్కర్ తో కలిసి నిరుపేదలకై అనేక కార్యక్రమాలను నిర్వహించారని, అనంతరం1922 సంవత్సరంలో సాగు మహారాజ్ వీరమరణం పొందాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాంకిడి మండల భారతీయ బౌద్ధమహా సభ, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దుర్గం దుర్గాజి, కార్యదర్శి విజయ్ ఉప్రే, గౌరవ అధ్యక్షులు జై రామ్ ఉప్రే, సమతా సైనిక దళ్ జిల్లా బాధ్యులు దుర్గం సందీప్, అంబేద్కర్ యువజన సంఘం ఉప అధ్యక్షులు దుర్గం సునీల్, శ్యామ్ రావ్ దొండుజి దుర్గే,బౌద్ధ సమాజ అధ్యక్షులు శ్యామ్ రావు లహాజి దుర్గే, రాజేశ్వర్ ఉప్రే, నాయకులు, ఒంద్రే గోపీనాథ్,విలాస్ ,దుర్గం హంసరాజ్, శ్యామ్ రావు డోలుజి దుర్గే, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రోషన్, బౌద్ధ దుర్గం పెంటు,ఉపాసకులు పాండుజి జాడే, ప్రతాప్, అరుణ్, రాజేంద్రప్రసాద్, నాగ సేన్, ఇంద్రజిత్, రమేష్, దుర్గం మనోజ్, దుర్గం చింటూ, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యాశాఖ అధికారి డిఇఓ లేక కార్యాలయం ఖాళీ

**డిఇఓ నియమించకపోతే మంత్రిని అడ్డుకుంటాం**

**భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ**



వాంకిడి, జూన్ 26 ( ప్రజాజ్యోతి ): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రాష్ట్రవ్యాప్తంగా విద్యా సంవత్సరం ప్రారంభమై నేటికీ 15 రోజులు గడుస్తున్నప్పటికీ కుము రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో రెగ్యులర్ విద్యాశాఖ అధికారి లేకపోవడం సిగ్గుచేటు అయిన విషయం జిల్లా కలెక్టర్ ప్రజాప్రతినిధులు దీనికి పూర్తి బాధ్యత వహించాలి గత ఏడాది సంవత్సరాల నుంచి రెగ్యులర్ విద్యాశాఖ అధికారి లేక ఇంచార్జ్ విద్యాశాఖ అధికారితో విద్యా వ్యవస్థను నడుపుతున్నారు, మంచిర్యాల్ జిల్లాలో రెగ్యులర్ విద్యాశాఖ అధికారి విధులు నిర్వహిస్తున్న అతనికి జిల్లాకి ఇన్చార్జి విద్యాశాఖ అధికారి బాధ్యతలు ఇవ్వడంతో తను ఈ జిల్లాకి రాకపోవడంతో విద్యకు సంబంధించిన ఫైల్స్ పైన సంతదాలో పెట్టాలంటే ఇక్కడి నుంచి ఒక అధికారి వెళ్లి సంతకాలు చేసుకుని రావలసిన పరిస్థితి వస్తుంది. అధికారి తో రాకపోకలు కొనసాగుతున్నాయి ఇక్కడ పాఠ శాలలు తనిఖీ నిర్వహించాలంటే రెగ్యులర్ విద్యా శాఖ అధికారి లేకపాయె దాంతో జిల్లాలో విద్య వ్యవస్థ కుంట్లుబడిపోతుంది, పాఠశాలలో కేజీబీవీ హాస్టల్ మోడల్ స్కూల్స్ నందు తనిఖీలు కరువైపోయాయి, గతంలో ఉన్న ఇన్చార్జి మంత్రి గారు జిల్లా విద్యాశాఖ అధికారిని నియమించలేదు, విద్యా వ్యవస్థని పట్టించుకోలేదు ఇప్పుడు నూతనంగా జిల్లా ఇన్చార్జ్ మంత్రి బాధ్యతలు తీసుకున్న జూపల్లి కృష్ణారావు గారు చొరవ తీసుకొని జిల్లాకి రెగ్యులర్ విద్యాశాఖ అధికారులు నియమించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నాం లేని జిల్లా పక్షంలో పర్యటనలో ఉన్న మంత్రి జూపల్లి కృష్ణారావు గారిని అడ్డుకుంటామని తెలియజేస్తున్నాం, వెంటనే జిల్లాకి రెగ్యులర్ విద్యాశాఖ అధికారిని నిర్మించాలని కోరుతున్నాము.లిలిఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చాపిడి పురుషోత్తం డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు చాపిడి శివ, చల్లూరి క్రిష్ణ పాల్గొన్నారు.

## కుప్టి ప్రాజెక్టు పనులు ప్రారంభించాలి

(మొదటి పేజీ తరువాయి)



అనేకం గా ఉన్నా యని వాటిని పరిష్కరించా లని ముందుగా నియోజక వర్గంలోని కుప్టి ప్రాజెక్టును త్వరి త గతిన ప్రారంభించాలని ఈ ప్రాజెక్టు మంజూ రై డిపిఆర్, ఇతర సర్వే పనులు కూడా పూ ర్తయ్యాయని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. గురు వారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రజాప్రతినిధులు, అధికారులతో జరిగిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సమీక్ష స మావేశంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాల్గొన్నారు. బో థ్ నియోజక వర్గంలో 64 వేల మంది రైతుల్లో ఇంకా 32 వేల మంది రైతు లకి రుణమాఫీ జరగలేదని అన్నారు. ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలకు సైతం భూ భారతిలో చేర్చి వారసత్వ సద లింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్లకు ఉచిత ఇసుక అని ప్రభుత్వం చెబుతుంది కానీ అధికారులు లబ్ధిదారులకు ఇబ్బందులు పేడుతున్నారని అన్నారు. పొ లంబాట రోడ్లు మంజూరు చేసి నా మొరం తీసుకెళ్తే అడ్డుకుం టున్నారని, మొరంలేకుండా పొలంబాట రోడ్లు ఎలా వేస్తార ని ప్రశ్నించారు. ఏజెన్సీ ప్రాంతా ల్లో డాక్టర్లు పనిచేయడమే గొ ప్ప వారిని బదిలీ చేయడం స రికాదని అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి కార్యక్రమాలపై ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు అధికారులకు మంత్రులు జూపల్లి కృష్ణారావు, గడ్డం వివేక్ ల అధ్యక్షతన ఆది లాబాద్ జడ్పీ హాలులో జరిగిన ఉమ్మడి జిల్లా సమీక్ష సమా వే శంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా అనిల్ జాదవ్ మాట్లా డుతూ ముందుగా రైతు రుణ మాఫీ పూర్తయిందని ఒక పక్క ప్రభుత్వం సంబురాలు చేస్తుం ది కానీ నా బోథ్ నియోజక వర్గంలో 64 వేల మంది రైతు లలో కేవలం 32 వేల మందికే రుణమాఫీ జరిగిందని,ఇంకా 32 వేల మంది రైతులకు రు ణమాఫీ జరగలేదని అన్నారు. అదేవిధంగా పోడు భూములు సాగు చేస్తున్న ఎస్సి, ఎస్టీ, బీ సీ, మైనార్టీ రైతులకు భూభార తిలో గల కాస్తూకాలంలో చేర్చి తే బాగుంట దన్నారు. బోథ్ ని యోజకవర్గంలో కేవలం గిరిజ నులే కాకుండా గిరిజనేతరులు సైతం అనేక ఇబ్బందుల్లో ఉ న్నారని వారిని సైతం ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇసుక ఉచితంగా తీసుకోవచ్చని ప్రభుత్వం ప్రకటించిన కూ దా అధికారులు మాత్రం ఎక్కు డికక్కడ వాహనాలను ఆపేసి లబ్ధిదారులకు ఇబ్బందులు పె డుతున్నారని వాటిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశా రు. అదేవిధంగా గిరిజన ప్రాం తాల్లో డాక్టర్లు పని చేయడమే గొప్ప విషయమని అలాంటి సందర్భంలో బోథ్ ప్రభుత్వ ఆ సుపత్రిలో విధులు నిర్వహిస్తు న్న స్పెషలిస్ట్ సర్జన్ డాక్టర్ ట్రా న్స్ఫర్ సరికాదని అలాగే జిల్లా డాక్టర్ల పూర్తి అధికారం జిల్లా కలెక్టర్లకే ఇవ్వాలని అన్నారు. పొలంబాట కొరకు రోడ్లు మం జూరు చేస్తున్నారు మళ్ళీ మొ రం తోసుకెళ్తే అడ్డుకుంటున్నారు. మొరం లేనిది పొలం బాట రోడ్లు ఎలా వేయాలని మండి పడ్డారు. వాటిపై వెంటనే చర్య లు తీసుకోవాలని అన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పై అసత్యపు ఆరోపణలు సరికాదు

**మార్కెట్ కమిటీ చైర్మన్ పడి గెల భూషన్**




కడెం, జూన్ 26 (ప్రజా జ్యోతి): కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన అనంతరం ఇచ్చిన హా మీలు నెరవేరుస్తూ ప్రజా పాల న కొనసాగిస్తుందని, ఇందులో లో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల విషయం లో కాంగ్రెస్ ప్రభుత్వం పై కొందరు పనిగట్టుకొని అస త్యపు ఆరోపణలు చేస్తున్నా రని, ప్రజలలో పెరుగు తున్న ఆదరణ చూసి ఓర్వలేక అస త్యపు ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అని ఖానాపూర్ మా ర్కెట్ కమిటీ చైర్మన్ పడిగెల భూషన్ అన్నారు. గురువారం కడెం ప్రెస్‌భవన్‌లో విలేకరుల సమావేశం లో కాంగ్రెస్ నేతల తో కలిసి ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం కనీసం ఉ రికి ఒక్క ఇల్లు కుడా ఇవ్వలేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ర్పడ్డాక ప్రతి గ్రామంలో అర్హుల కి ఇళ్లు ఇచ్చి పేదలకి మేలు చే స్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రతి పక్ష నేతలు కొందరు కొన్ని పత్రికా పేపర్లని అడ్డం పెట్టుకొని అసత్యపు రాతలు వ్రాయి స్తున్నా రని ఆగ్రహం వ్యక్తం చే శారు. ఇంకోసారి ఇలాంటి వి పునరావృతం అవుతే చట్టపర మైన చర్యలు తప్పవని హె చ్చ రించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్లేష్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయ కులు సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రి ఏరియాను సందర్శించిన నారాయణ రావు



మందమర్రి , జూన్ 26 (ప్రజాజ్యోతి):మందమర్రి జి.యం ఆర్ డి కార్పొరేట్ నారాయణ రావు సేవలు ఆదర్శప్రాయం అని ఏరియా జిఎం దేవేందర్ అన్నారు. ఏరియా జి.ఎం కార్యాలయంలో గురువారం కాన్ఫరెన్స్ హాల్ వేదికగా జి.ఎం జి.దేవేందర్ అధ్య క్షతన సమావేశం నిర్వహించారు. జి.యం ఆర్ డి కార్పొరేట్ నారా యణ రావు పదవి విరమణ సందర్భంగా జిఎం జి.దేవేందర్, కార్యాలయ హెచ్.ఒ.డిలు, శాలువాతో ఘనంగా సన్మానించి నారా యణ రావుకు జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క అధికారికి పదవి విరమణ అనివార్యం అని అన్నారు. పదవి విరమణ అనంతరం నారాయణ రావు ఆయురా రోగ్యాలతో సంతోషంగా జీవనం కొనసాగాలని అన్నారు. సింగరేణి లో అన్ని ఏరియాలలో చాలా అనుభవం కలిగిన వ్యక్తి నారాయణ రావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ్ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, ఎస్.ఇ. ఐ.ఇ.డి కె.కిరణ్ కుమార్, డీ.జీ.ఎం ఎఫ్ ఎ ఆర్ వి ఎస్ఆర్ కె ప్రసాద్, పర్చేస్ అధికారి బాబు, ఫారెస్ట్ అధికారి రమణారెడ్డి, ఏరియా సీనియర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్లు కోసం ఎవరు డబ్బులు అడగలేదు

కడెం,జూన్ 26 (ప్రజా జ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు విషయంలో తమను ఎవరు డబ్బులు అడగలేదని కడెం మండ లంలోని హరిజన వాడ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తెలిపారు. కడెం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావే శంలో వారు మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు విష యం లో తమ వద్ద డబ్బులు తీసుకున్నట్లు వస్తున్న ఆరోపణలు అవా స్తవం అ న్నారు. తాము ఎవరికీ డబ్బులు ఇవ్వలేదని, తమను ఎవరు డబ్బులు అడగలేదని అసలైన లబ్ధిదారులకే ఇందిరమ్మ ఇళ్లు కేటాయించారని పేర్కొన్నారు.



## రమణారెడ్డి సేవలు మరువలేనివి: జి దేవేందర్



**మందమర్రి , జూన్ 26 ( ప్రజాజ్యోతి ) :** మందమర్రి ఏరియ జనరల్ మేనేజర్ కార్యాలయం వేదికగా ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్ అధ్యక్షతన గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విధి నిర్వహణలో బదిలీలు సహజం అని జిఎం దేవేందర్ అన్నారు. మందమర్రి ఏరియాలో ఫారెస్ట్ మేనేజర్ గా విధులు నిర్వహించిన ఆర్. రమణారెడ్డి ఏరియా నుండి బదిలీ పై కొత్తగూడెం వెళ్తున్న నేపథ్యంలో జనరల్ మేనేజర్ జి.దేవేందర్, సహా ఇతర అధికారులు జ్ఞాపికను అందజేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జి. దేవేందర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రతి ఒక్క అధికారి ఉన్న స్థలము నుండి వేరొక స్థలంలోకి బదిలీపై వెళ్లడం అనివార్యం అని అన్నారు. ఈ సందర్భంగా ఆర్.రమణారెడ్డి ఏరియాలో చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో యస్ ఒ టు జి యం విజయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ యస్. శ్యాం సుందర్, మందమర్రి ఏరియా హెచ్ఒడిలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరా మర్శించి ఆర్థిక సహాయం చేసిన



## మాజీ ఎంపీ సోయం బాపూ రావు

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 26, (ప్రజాజ్యోతి)** గత కొన్ని రోజుల క్రితం గాది గూడ మండలంలోని కుండి పిప్పిరి గ్రామంలో పిడుగుపా టుకు గురై మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను మాజీ ఎంపీ సోయం బాపూరావు గు రు వారం వారి ఇంటికి వెళ్ళి పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం పిడుగు పడి ఒకే కుటుంబానికి చెందిన నలుగు రు మృతి చెందాగా వారి కు టుంబ సభ్యులను ఓదార్చి నూతన వస్త్రాలను అందించి ఆర్థికసహాయం అందజేశారు. మాజీ ఎంపీ వెంట ఆదివాసీ కాంగ్రెస్ జిల్లా చేర్మెన్ సేద్మకి ఆ నంద్ రావు, ఝరి రాయి సెం టర్ సార్ మేడి మందడి డౌల త రావు, ఉపసార్ మేడి పూ సం బాధిరావు, సోయం మారు తీ, ఇచ్చోడ మండల అధ్యక్షు లు కళ్లెం నారాయణ రెడ్డి, బోథ్ నియోజవర్గ మైనారిటీ సెల్ చే ర్మెన్ ముస్తఫా, మాజీ సర్పంచ్ మహేబూబ్, సీనియర్ కాంగ్రె స్ నాయకులు మజీద్ ఖాన్, పోతన్న సార్, రమేష్ బత్తుల, చెట్లేపెల్లి అనిల్, పోతన్న, తది తరులు ఉన్నారు.



# పది సంవత్సరాల్లో నియోజక వర్గం వెనుకబడింది

- 27, 28 ప్యాకేజీ లు పూర్తి చేసి సాగు నీరు అందించండి
- బాసర ఆలయానికి వెనక్కి మ ళ్లిన నిధులు ఇవ్వండి
- అర్లి బ్రిడ్జి నిర్మాణం పై దృష్టి సారించండి
- జిల్లా ఇన్చార్జి మంత్రిని కోరిన ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 26 (ప్రజా జ్యోతి):** పది సంవత్సరాల్లో ఉమ్మడి జిల్లాలోని ముధోల్ నియోజక వర్గం ఎంతో వెనుకబడిందని అభివృద్ధి కి నిధులు ఇవ్వాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ కోరారు. అదిలాబాదు లో గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి సమీక్ష స మావేశం లో జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రి వివేక్ వెంకటస్వామి దృష్టికి పలు సమస్యలను తీ సుకువచ్చారు. గత పాలకుల నిర్లక్ష్య వైఖరి వల్ల బాసర ఆల యానికి కేటాయించిన 43 కోట్ల రూపాయల నిధులు వెనక్కి మళ్లాయని, గోదావరి పుష్క రాలు సమీపిస్తున్నందుకు తక్ష ణం నిధులు ఇచ్చి ఆలయ పు నర్నిర్మానం చేపట్టాలన్నారు. 27, 28 కా లేశ్వరం ప్రాణహిత ప్యాకేజీ పనులు అసంపూర్తిగా ఉన్నాయని, వాటికి నిధులు ఇస్తే వేలాది ఎకరాల్లో సాగునీ రు అంది, నియోజకవర్గం సస్య శ్యామలమవుతుందన్నారు. అదేవిధంగా అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించాలని కోరారు. పేద ప్రజలున్న ము ధోల్ నియోజకవర్గం లో ఇంది రమ్మ పథకం కింద ఎక్కువగా ఇళు కేటాయించాలన్నారు. పోడు భూముల్లో సాగు చేస్తున్న రైతులకు ఫారెస్ట్ అధికారులు ఇబ్బంది పెట్టకుండా చూడాల న్నారు. లోకేశ్వరం మండలం లో అర్లి బ్రిడ్జి వంతెన నిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు. వంతెన నిర్మాణనికి నిధులు ఇ చ్చి సమస్యను తీర్చాలన్నారు. శ్రీరామ్ ప్రాజెక్ట్ మూలంగా ము ధోల్ నియోజకవర్గానికిఎక్కువ నష్టం వాటిల్లిందని 50 గ్రామా లు ముంపుకు గురి అయ్యా యని ఇప్పటికైనా నియోజక వర్గానికి న్యాయం చేసి 28 ప్యాకేజి పూర్తి చేసి రైతాంగానికి సాగు నీరు అందించాలని ఎ మ్మెల్యే పవార్ రామారావ్ పటే ల్ జిల్లా ఇంచార్జి మంత్రి జూప ల్లి కృష్ణారావును కోరారు. అ ప్పటి రాష్ట ముఖ్య మంత్రి వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రారం భిం చిన ప్రాణహిత చేవెళ్ల ప్యాకేజి పనులను పూర్తి చే యాలన్నా రు. తలాపునగోదావరి ఉన్నా నియోజకవర్గ రైతాంగానికి సా గునీరు అందడం లేదని, గత పది సంవత్సరాల్లో 27, 28 ప్యాకేజీ పనులు పాలకుల ని ర్లక్ష్యం మూలంగా అసంపూర్తి గా ఉన్నాయని, 28 ప్యాకేజీ పూర్తిచేస్తే నియోజక వర్గం లోని తానూర్, ముధోల్, కుబీ ర్, మండలాల రైతులకు సాగు నీరు అంది నియోజక వర్గం సస్య శ్యామలమవుతుంద న్నారు. అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రా ణహిత చేవెళ్ల ను పూర్తి చేస్తా మని మాట ఇచ్చారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిధు లు వెచ్చించి, పనులు పూర్తి చే స్తే రైతులకు సాగునీరు అందు తుందని తెలిపారు.

## కంది శ్రీనివాస రెడ్డి నివాసాన్ని సందర్శించిన మంత్రి జూపల్లి కృష్ణారావు



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 26, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర ఎ క్సైజ్, పర్యాటకశాఖ, ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కష్ణారావు ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి నివాసాన్ని సంద ర్శించారు. పర్యటనలో భాగంగా తలమడుగు మండలంలో అధికారిక కార్యక్రమంలో పాల్గొ న్న అనంతరం కంది శ్రీనివాస రెడ్డి ఆహ్వానం మేరకు ఆయన స్వస్థలం తాంసి మండలం హ స్నాపూర్ గ్రామంలోని ఆయన నివాసాన్ని సందర్శించారు. కం ది శ్రీనివాస రెడ్డి తో పాటు ఆ యన కుటుంబ సభ్యులు, గ్రా మస్తులు మంత్రికి ఘన స్వాగ తం పలికారు. తేనీటి విందును స్వీకరించారు.



# తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి

### బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్

**మందమర్రి, జూన్ 26(ప్రజాజ్యోతి):** మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించాలనే గొప్ప లక్ష్యంలో ప్రజలం దరూ భాగస్వామ్యం కావాలని బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ పిలుపునిచ్చారు. గురువారం అం తర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పుర స్కరిం చుకుని పట్టణ సర్కిల్ పోలీస్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిర్మూలన అవగాహన ర్యాలీ నిర్వహిం చారు. ఈ ర్యాలీని బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. మందమర్రి సింగరేణి గ్రౌండ్ నుండి మార్కెట్ మీదుగా సాగిన ఈ భారీ ర్యాలీలో సింగరేణి మంద మర్రి ఏరియా జీఎం దేవేందర్, ఇతర సింగరేణి అధికారులు, వివిధ పాఠశా లల విద్యార్థులు, యువత, రాజకీయ నాయకులు, మహిళలు, పోలీస్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. మత్తుకు బానిసలై బం గారు భవిష్యత్తును అంధకారం చేసుకోకండి వంటి నినాదాలతో విద్యా ర్థులు ప్లకార్డులు ప్రదర్శించి ప్రజలలో చైతన్యం నింపారు. అనంతరం మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులు, యువత ప్రతిజ్ఞ చేసి యాంటీ డ్రగ్ సైనికులుగా సంతకాలు చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ రవి కుమార్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉంది. అలాంటి యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు




బాని సలై పురోగతికి, ఉజ్వల భవిష్యత్తుకు స్వయంగా అవరోధాలు సృష్టించుకోవద్దు అని. సమాజం నుండి మాదకద్రవ్యాలను సమూ లంగా నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి అని అన్నా రు. పోలీస్ శాఖ గంజాయి వంటి మత్తుపదార్థాల అమ్మకం, వాడకంపై కఠినంగా వ్యవహరిస్తుంది అని హెచ్చరిం చారు. సింగరేణి జీఎం దేవేందర్ మాట్లాడుతూ చెడు వ్యసనాల వల్ల యువత ఆరోగ్యాన్ని, భవిష్యత్తును నాశనం చేసుకోవడమే కాకుండా, చట్టవ్యతిరేక కార్యకలాపాలలో చిక్కుకుంటున్నారు. ఈ మత్తు అనే మహమ్మారి నుండి యువతను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది అని అన్నారు. పట్టణ సీఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ సరదాగా మొదలయ్యే అలవాటే వ్యసనంగా మారి జీవితాలను నాశనం చేస్తుంది అని అన్నారు. తల్లిదండ్రులు ఇచ్చిన స్వేచ్ఛను దుర్వినియోగం చేయకుండా విద్యార్థులు తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలి అని అన్నారు. గంజాయి వంటి మాదకద్రవ్యాల నిర్మూలన లో యువత భాగస్వామ్యం కావాలి అని కోరారు. మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే ఉపాధ్యాయులకు యాంటీ-డ్రగ్ కమిటీలకు లేదా డయల్ 100, 1908 నంబర్లకు ఫోన్ చేసి పోలీసులకు తెలియజేయాలని అధికారులు సూచిం చారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యం గా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మంద మర్రి సర్కిల్ ఎస్ఐలు, సింగరేణి పర్సనల్ మేనే జర్, ఎస్ఓ టూ జీఎం, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పోలీస్ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి సమావేశానికి

# ముఖ్య అతిథిగా హాజరైన ఆసిఫాబాద్ ఎమ్మెల్యే





**కొమరం భీం జిల్లా ప్రతినిధి , జూన్ 26 ( ప్రజాజ్యోతి ):** మొదటిసారిగా ఆదిలాబాద్ కి విచ్చేసిన మంత్రులు జూపల్లి కృష్ణారావు వివేక్ వెంకటస్వామిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి,పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కోవలక్ష్మి ఆదిలాబాద్ జిల్లా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ రైసింగ్ 2047 పేరుతో ఉమ్మడి జిల్లాలో నియోజకవర్గల వారిగా వ్యవసాయం అభివృద్ధి, ఆర్థిక సమస్యల పరిష్కారం కోసం ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని ఆదివాసీ పోడు భూములలో వ్యవసాయం చేసుకునే రైతులను హక్కుల పేరుతో ఫారెస్ట్ అధికారులు ఇబ్బంది పెట్టడం రైతులకు చాలా వరకు రుణ మాఫీ కాలేదు, వెంటనే రైతులందరికి రుణ మాఫీ చెయ్యాలని డిమాండ్ చేశారు . కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన టైగర్ జోన్ జీవో 49 ను వెంటనే రద్దు చెయ్యాలని మంత్రులను కోరారు. నియోజకవర్గ మండల గ్రామాలకు సీసీ.రోడ్లు డ్రైనేజీ విద్యుత్ సమస్యల అభివృద్ధి కి ఈ ప్రభుత్వం తోడ్పాటు అందించాలి పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చెయ్యాలి రైతు భరోసా అందరి రైతులకు నిధులు జమ కాలేదు వెంటనే అర్హులైన వారికి వెంటనే జమ చెయ్యాలి అని కోరారు నియోజకవర్గ అభివృద్ధి పనుల నిధులు విడుదల చేసి ఈ ప్రభుత్వం రోడ్లు,వసతి సౌకర్యాలు కల్పించాలి ఉట్నూర్ నుండి ఆసిఫాబాద్ ఆర్ అండ్ బి రోడ్డు కంకరతో గుంతలతో ప్రాణానంతకంగా మారడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు ఆర్ అండ్ బి అధికారులు దీనిపై దృష్టి పెట్టాలన్నారు కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల ఎమ్మెల్యే లు ఎమ్మెల్సీ లు ఉమ్మడి జిల్లా కలెక్టర్ లు పోలీస్ అధికారుల యంత్రాంగం వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలను మోసం చేస్తున్న నకిలీ బాబా అరెస్ట్

## ప్రజలు బాబాలను నమ్మకుండా చైతన్యంగా వ్యవహరించాలి:సిఐ బండారి రాజు





**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 26 (ప్రజాజ్యోతి):** అమాయకులకు, ఆదివాసీల కు తాయి త్తులతో వ్యాధులు, రోగాలు నయమైతాయని న మ్మిస్తూ మోసం చేస్తున్న నింది తుడిని అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు ఇచ్చోడ సిఐ బండారి రాజు తెలి పారు. నిం దితుని పై ఇచ్చోడ పోలీస్ స్టేష న్ లో కేసు నమోదు చేయడం జరిగిందని, నింది తుడు షేక్ అహ్మద్ షేక్ గుల్విర్, కోక స్మన్నూర్ గ్రామం ఇచ్చోడ మండలంలో అరెస్ట్ చేసినట్లు ఇ చ్చోడ సీఐ బండారి రాజు పేర్కొన్నారు. సిఐ తెలిపిన వివ రాల ప్రకారం ఇచ్చోడ మండ లం కోకస్మ న్నూరు గ్రామానికి చెందిన నిందితుడు షేక్ అహ్మద్ ప్రజల వద్ద తాయెత్తులు క డుతూ వ్యాధులు, రోగాలు నయం చేస్తానంటూ బురిడీ కొట్టిస్తున్న సందర్భంలో ఇచ్చో డ పోలీసులు నిందితునిపై కే సు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలందరూ ఎలాంటి అనారోగ్య సమస్యలకైనా ప్రభుత్వ, ప్రైవే టు రంగ వైద్యులను సంప్ర దించాలని బాబాలను నమ్మడంతో ఎలాంటి ఉపయోగం ఉండదని తెలిపారు. మంత్ర తంత్రాలతో వ్యాధులు నయం కావనే విష యాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని సూచిం చారు. ఇలాంటి బాబాలు మరే ఏ గ్రామంలో అయినా ప్రజలను మోసం చేస్తున్నట్లు తెలిపితే జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సం ప్రదించాలని వారిపై తగు చర్య లను తీసుకుంటుందని తెలిపారు.

# ఫిర్యాదుదారున్ని బెదిరించి డబ్బులు డిమాండ్ చేసిన వ్యక్తి అరెస్టు

- గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు
- నిందితుడు భూమేష్ పాత్రికా రంగంలో విలేకరిగా పనిచేస్తు న్నాడు
- బెదిరింపులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరిక
- 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ కు తరలింపు
- ఇచ్చోడ సీఐ బండారి రాజు



**ఇచ్చోడ రూరల్, జూన్ 26 (ప్రజాజ్యోతి):** ఇచ్చోడ సిఐ బండారి రాజు తెలిపిన వివరాల ప్రకారం, ఫిర్యాదు దారు అరుగుల సం తోష్ గుడిహత్నూర్ మండలా నికి చెందిన వ్యక్తి గత 20 సం వత్సరములుగా తాటి కల్లు తీస్తూ జీవనోపాధి చేసుకుంటు న్న వ్యక్తి, ఇతనిని ఒక రోజు భూమేష్ అనే వ్యక్తి ఒక మీడి యా వ్యక్తిగా పరిచయం చేసు కొని, తనను పదివేల రూపా యలు ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగిందని, లేనియె డల కల్తీ మద్యం విక్రయిస్తు న్నావు, ప్రజల అనారోగ్యానికి గురి అవుతున్నారు అని మీపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి నేను జైలుకు పంపిస్తానని బెదిరించి అతని వద్ద నుండి 2000 రూపాయలను తీసు కోవడం జరిగిందని,ఈ కారణం చే బాధితుడు గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చే యగా కేసు నమోదు చేసి విచా రణ చేపట్టి నిందితుడు భూ మేష్ ను అరెస్టు చేయడం జరి గిందని తెలిపారు. మరి ఇతర వ్యక్తులైన మీడియా సంస్థల పేరు చెప్పుకొని విలేకరినంటూ బెదిరించి డబ్బులు వసూలు చేసినా పోలీసు యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని తెలి పారు. ప్రజలకు ఎలాంటి అసౌ కర్యం కలగకుండా జిల్లా పోలీ సు యంత్రాంగం ఎల్లవేళలా సహాయ సహకారాలు అంది స్తూ అందుబాటులో ఉంటుం దని హామీ ఇచ్చారు.

# దివంగత నేత రామచంద్ర రెడ్డికి నివాళి అర్పించిన మంత్రులు



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 26, (ప్రజాజ్యోతి)** అదిలాబాద్ పట్టణానికి గురువారం వచ్చిన జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు తో పాటు మరో మంత్రి వివేక్ వెంకట స్వామి లు దివంగత నేత జిల్లా మాజీ మంత్రి, స్వర్గీయ చిలుకూరి రామచంద్ర రెడ్డి నివాసానికి వెళ్లి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను మర్యాద పూర్వకంగా కలిసి వారి బాగోగుల గురించి చర్చించారు. జి ల్లాలో జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ ద్వారా చేపడుతున్న కా ర్యక్రమాలను సమీక్షిస్తూ సీని యర్ కార్యకర్తలను, పార్టీ సీని యర్ నాయకులను కలిసిజిల్లా లోపార్టీ పునర్ వైభవాన్ని తీసు కురావడానికి నాయకులతో పాటు కార్యకర్తలంతా ఒక్కతా టిపైకి వచ్చే విధంగా కృషి చే యాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నా యకులు మాజీ డీసీసీ అధ్య క్షులు సాజిద్ ఖాన్, మాజీ టీ పి సి సి జనరల్ సెక్రటరీ గండ్ర త్ సుజాత, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ ఆలూరు సంజీవ్ రెడ్డి, హౌసింగ్ బోర్డ్ మాజీ కౌ న్సిలర్ అంబకంటి అశోక్ కు మార్, ఆదిలాబాద్ మండల అధ్యక్షులు సంజయ్ దూబే, టౌన్ ప్రెసిడెంట్ వసీం,అసాంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నహీద్, అక్తర్ సాబ్, సేవాదళ్ అధ్యక్షులు మోతిరం,మాజీ కౌ న్సిలర్ ముర్తుజా తో పాటు ప లువురు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



## బౌద్ధ మహాసభ, అంబేద్కర్ సంఘం

# నూతన కార్యవర్గం ఎన్నిక





**వాంకిడి, జూన్ 26( ప్రజాజ్యోతి):** వాంకిడి మండల భారతీయ బౌద్ధమసభ, అంబేద్కర్ సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం జేత్వాన్ బుద్ధ విహార్ లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దుర్గం దుర్గాజి, ప్రధాన కార్యదర్శిగా ఉప్రే విజయ్‌లు ఎన్నికగాక, సమాజ అధ్యక్షులుగా శ్యామ్ రావు లహుజి దుర్గే, రాజేశ్వర్ ఉప్రే లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో వీరందరి చేత ప్రమాణస్వీకారం చేయించారు. జులై 10 నుండి ప్రారంభమయ్యే వర్ష వాస్ కార్యక్రమాన్ని అందరు కలిసి విజయవంతం చేయాలని ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు పిలుపునిచ్చారు. జూలై 10న వాంకిడి మండల కేంద్రంలో బుద్ధునితో ప్రయాణం అనే తెలుగు నాటికను వర్ష వాస్ కార్యక్రమం ప్రారంభ రోజు ప్రదర్శించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధమహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మాహుల్కర్, గౌరవ అధ్యక్షులు జై రామ్ ఉప్రే , సమతా సైనిక్ దళ్ జిల్లా బాధ్యులు దుర్గం సందీప్,అంబేద్కర్ సంఘం ఉప అధ్యక్షులు దుర్గం సునీల్ ,శ్యామ్ రావు దొండుజి దుర్గే , నాయకులు ప్రతాప్, అరుణ్ రోషన్ శివాజీ ,దుర్గం ప్రశాంత్,సమాజ అధ్యక్షులు రాజేశ్వర్ ఉప్రే, సిద్ధార్థ యువజన సంఘ నాయకులు, మహేష్,దీపక్,మారుతి,జైపాల్,బౌద్ధ ఉపాసకులు పాండు జి జాడే, దుర్గం పెంటు,గోపినాథ్, హంసరాజు , రమాబాయి మహిళా మండలి సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు

## అందేలా అధికారులు అధికారులు కృషి చేయాలి



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 26, (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన పేదలందరికీ సమర్థంగా అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్, ప ర్యాటక, సాంస్కృతిక, పురావ స్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు సూచించారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, అధికారుల తో జరిగిన సమీక్షా సమావేశంలో రాష్ట్ర గనుల, కార్మిక, ఉపా ధి, పరిశ్రమల శాఖ మంత్రి గ డ్డం వివేక్ వెంకటస్వామితో క లిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడు తూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షే మ పథకాలు అర్హులైన లబ్ధిదా రులకు చేరేలా అధికారులు చ్యలు తీసుకోవాలని సూచిం చారు. పేదల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు పారదర్శకంగా అమలు చే యాలనీ ఆదేశించారు. ఆయా శాఖల్లో సిబ్బంది కొరత ఉన్న చోట తాత్కాలిక భర్తీకి కలెక్టర్లు చర్యలు తీసుకోవచ్చని సూచించారు. భూభారతి చట్టం అ మలుతో భూ సమస్యల పరి ష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఇప్పటికే రెవెన్యూ సదస్సుల ద్వారా గ్రామాల్లో దరఖాస్తులు స్వీకరించినట్టు చెప్పారు. పాత ధరణి చట్టంతో భూసమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటి పరిష్కారానికి అధికారులంతా కృషి చేయాలని సూచించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, అటవీ, రహదారులు తదితర శాఖల పనితీరును మంత్రులు సమీక్షించారు. ఆయా జిల్లాల కలెక్టర్ల నుండి వివరాలను అడి గి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరచడంలో వేగంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ఆరు హామీల అమలు వివరాలను కలెక్టర్ వెల్లడించారు. నిర్మల్ జిల్లాలో మొత్తం 1.83 లక్షల మంది రైతులకు రూ.268.75 కోట్లు రైతు భరోసా నిధులు రై తుల ఖాతాలో జమ చేయడం జరిగిందని తెలిపారు. రూ.2 లక్షల వరకు రైతు రుణాలు ఒ కేసారి మాఫీ చేయడంతో నిర్మ ల్ జిల్లాలో 71,565 మంది రై తుల రుణంగా రూ.658.61 కో ట్లు మాఫీ జరిగిందన్నారు. మ హాలక్ష్మి పథకం కింద ఆర్ టి సి బస్సుల్లో ఉచిత ప్రయాణం ద్వారా ఇప్పటివరకు జిల్లాలో 1.54 కోటి మహిళలు ప్రయా ణించగా, వీటికి రూ.63.45 కో ట్లు మహిళలకు ప్రయోజనం చేకూరిందని తెలిపారు. అలాగే గ్యాస్ సిలిండర్‌ను రూ.500కి అందిస్తూ 1.14 లక్షల మందికి లబ్ధి చే కూరిందని వివరించా రు. పేదలకు మెరుగైన వైద్యం కోసం ఆరోగ్యశ్రీలో సహాయ ప రిమితిని 5లక్షల నుండి రూ. 10 లక్షలకు పెంచడం తో నిర్మ ల్ జిల్లాలో 7523 మందికి రూ. 16.85 కోట్లు విలువైన వైద్య సేవలు అందాయన్నారు. గృ హజ్యోతి పథకం కింద ఇంటికి ఉచితంగా 200 యూనిట్ల వి ద్యుత్ అందిస్తూ 1.02 లక్షల కుటుంబాలకు జీరో బిల్లులు జారీ చేయడంతో రూ.38.62 కోట్లు సబ్సిడీగా అందించడం జరిగిందన్నారు. నిర్మల్ జిల్లా అభివృద్ధి మార్గంలో నిరంతరం గా ముందుకు సాగుతోందని, ప్రతి ఒక్క పథకం నిరుపేద వ ర్గాలకు సమర్థంగా చేరాలనే ల క్ష్యంతో చర్యలు తీసుకుంటు న్నామని కలెక్టర్ తెలిపారు. అంతకుముందు సమీక్షకు హా జరైన మంత్రులకు జిల్లా కలెక్టర్ పూల మొక్కలు అందజేసి స్వాగతం పలికారు. ఈ సమా వేశానికి పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, ఎమ్మెల్సీలుదండే విఠల్, శాసన సభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పవార్ రామా రావు పటేల్, వెడ్మ బొజ్జు పటే ల్, వినోద్, పాయల్ శంకర్, కోవలక్ష్మి, పాల్వాయి హరీష్ బాబు, ఆదిలాబాద్, మంచి ర్యాల, కుమురం భీమ్ ఆసిఫా బాద్ జిల్లాల కలెక్టర్లు రాజర్షి షా, వెంకటేష్ దోత్రే, కుమార్ దీ పక్, ఎస్పీలు జానకి షర్మిల, అ ఖిల్ మహాజన్, అదనపు కలెక్ట ర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కు మార్, ఉన్నత అధికారులు, ప్ర జాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ కామన్ సర్వీస్ సెంటర్ ప్రారంభం

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మైనారిటీ సంక్షేమ వసతి గృ హం ఆవరణలో కోటి 40 లక్ష లతో నిర్మించిన మైనారిటీ కామన్ సర్వీస్ సెంటర్‌ను ఇం చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారా వు, ఆదిలాబాద్ ఎంపి నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ లతో కలిసి ప్రారంభించారు. ప్రభు త్వం అమలుచేస్తున్న పథకా లు, వసతులను సద్వినియో గం చేసుకొని పురోభివృద్ధి సా ధించాలని మంత్రి సూచించా రు. కలెక్టర్ రాజర్షిషా, ఎమ్మెల్సీ దండే విఠల్, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, అధికారులు తదితరు లు ఉన్నారు.







## మంత్రులకు ఘన స్వాగతం

కొత్తగా మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం తొ లిసారిగా జిల్లాకు వచ్చిన సం దర్భంగా ఆదిలాబాద్ జిల్లా లో తెలంగాణ రాష్ట్ర మంత్రులకు అపూర్వ స్వాగతం లభించిం ది. మంత్రుల హోదాలో తొలి సారి ఆదిలాబాద్ జిల్లా పర్యట నకు వచ్చిన రాష్ట్ర ఎక్సైజ్, ప ర్యాటకశాఖ, ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కష్ణా రావు, ఉమ్మడి జిల్లాకు చెందిన గనులు, కార్మికశాఖ మంత్రి గ డ్డం వివేక్ వెంకట స్వామిలకు కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగ తం పలికారు. బూత్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి ఆడే గజేందర్ ఆధ్వర్యంలో నేరడి గొండ సమీపంలో ఉన్న రోల్డ్ మామడ టోల్ ప్లాజా సమీ పం లో నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణు లు భారీ ఎత్తున మంత్రులకు ఘన స్వాగతం పలికారు. అ నంతరం ఆదిలాబాద్ సమీపం లో బైపాస్ రోడ్డు నుండి ఆది లాబాద్ అసెంబ్లీ ఇంఛార్జ్ కంది శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో కాం గ్రెస్ నాయకులు, కార్యకర్తలు మావల బైపాస్ వద్దకు పెద్ద ఎత్తన తరలివచ్చారు. మం త్రులను శాలువాలతో సత్క రించిన కంది శ్రీనివాస రెడ్డి భారీ గజమాలతో స్వాగతం పలికారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మావల బైపా స్ వద్ద మంత్రులకు ఘన స్వా గతం పలికి అక్కడి నుంచి అంబేద్కర్ చౌక్ వరకు ర్యాలీ కొనసాగింది. కొముురంభీం చౌక్ లో భీం విగ్రహానికి , గాంధీ పా ర్కులో మహాత్ముడి విగ్రహానికి , జగ్జీవన్ రామ్ చౌక్ లో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి, చివ రగా అంబేద్కర్ చౌక్ లో గల బాబాసాహెబ్ అంబేద్కర్ వి గ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర మం త్రి వేణుగోపాలచారి, మాజీ ఎంపీ సోయం బాపురావు, డీ సీసీబీ అధ్యక్షుడు అడ్డి భోజా రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు సుగుణక్క, నిర్మల్ డీసీసీ అధ్య క్షులు, శ్రీహరిరావు, బోథ్ , ఆసి ఫాబాద్ నియోజకవర్గాల ఇం ఛార్జిలు ఆడే గజేందర్, శ్యాం నాయక్ నియోజక వర్గంలోని కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.















